విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలి

విద్యుత్ బిల్లులతో సిపిఎం నిరసన

ప్రజాశక్తి-కదిరిటౌన్

విద్యుత్ ఛార్జీల రూపంలో ప్రజలపై మోపిన భారాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఎం పట్టణ కార్యదర్శి జిఎల్ నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం సిపిఎం ఆధ్వర్యంలో పట్టణంలోని టవర్ క్లాక్ వద్ద విద్యుత్ బిల్లులు దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ అదానీకి ప్రయోజనం చేకూర్చేందుకు రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు మోపడం తగదన్నారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రజలపై ఎలాంటి భారాలు వేయమని హామీ ఇచ్చిన కూటమి పార్టీలు అధికారం చేపట్టిన 6 నెలల్లోనే విద్యుత్ ఛార్జీల రూపంలో రాష్ట్ర ప్రజలపై రూ. 12 వేల కోట్ల భారం మోపిందని మండిపడ్డారు. ఈకార్యక్రమంలో నాయకులు జగన్మోహన్, బాబ్‌జాన్, నారాయణ, సుధాకర్, ఫాజిల్, మున్నీ, మబ్‌జాన్, జయశ్రీ, హసీనాతాజ్, పాల్గొన్నారు.

ప్రశాంతంగా సాగునీటి సంఘాల ఎన్నికలు

ధర్మవరం మండలంలోని సాగునీటి సంఘాలకు ఎన్నికైన సభ్యులు , నాయకులు

అత్యధికం ఏకగ్రీవం

ప్రజాశక్తి- అనంతపురం

సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రశాంతంగా ముగిశాయి. ఇందులో అత్యధికం ఏకగ్రీవమయ్యాయి. అధికారపార్టీకి చెందిన నాయకులు అధ్యక్ష , ఉపాధ్యక్ష స్థానాలను కైవసం చేసుకున్నారు. అనంతపురం జిల్లాలో 143 కు గాను 141కి జరిగాయి. కూడేరు మండలం పొట్టిచెరువు, బెళుగుప్ప మండలంలోని శీర్పి సాగునీటి సంఘాలకు వాయిదా పడ్డాయి. హెచ్ఎల్‌సి పరిధిలో 48 కాగా, బిటిపి పరిధిలో ఆరు, మైనర్ ఇరిగేషన్ 89 సంఘాలకు ఎన్నికలు జరిగాయి. వీటిల్లో అత్యధికం ఏకగ్రీవమయ్యాయి. ఉదయం టిసి సభ్యుల ఎంపిక జరిగింది. ఆ తరువాత మధ్యాహ్నం నుంచి అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు జరిగాయి. యల్లనూరు మండలంలో ఉదయం కొంత ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నా తరువాత పోలీసులు దాన్ని సద్దుమణిచారు. తరువాత ఎక్కడా ఎటువంటి సమస్యలేకుండా సాగునీటి సంఘాల ఎన్నికలు ముగిశాయి. ఇక సత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గంలోని రొద్దం మండలం కోగిర గ్రామం నీటి పారుదల సంఘం ఎన్నికల విషయంలో ఎంపీ పార్థసారధి, మంత్రి సవిత వర్గీయుల మధ్య వివాదం నెలకొంది. అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఎంపీ వర్గీయులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తమ వర్గానికి చెందిన వారిని నామినేషన్లు వేయకుండా ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఎంపీ వర్గీయులు ఆర్డీవోకు వినతి పత్రం సమర్పించారు. సత్యసాయి జిల్లాలో 230 సాగునీటి సంఘాలుండగా అన్నీ ఏకగ్రీవమయ్యాయి.

ఈనెల 17న డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నికలు

సాగునీటి సంఘాల ఎన్నికలు సజావుగా సాగాయి. ఈనెల 17వ తేదీన డిస్ట్రిబ్యూటరీలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈ మేరకు వాటిని కూడా ఎక్కడా ఇబ్బంది కలుగకుండా సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు తీసుకున్నారు

ప్రజాస్వామ్య హక్కులను కాపాడుకుందాం..

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొడదాం

మానవహక్కుల వేదిక మహాసభలో వక్తలు

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ప్రజాస్వామిక హక్కులను పాలకులు కాలరాస్తున్నారని పలువురు వక్తలు విమర్శించారు. ప్రజాచైతన్యం ద్వారానే ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టడం సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని యాపిల్ ఫంక్షన్ హాలులో మానవ హక్కుల వేదిక 10వ రాష్ట్ర మహాసభ శనివారం ప్రారంభమైంది. ఈ మహాసభకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. అంతకు ముందు నగరంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రారంభ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ పాల్గొని ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ మానవహక్కుల వేదిక అధ్యక్షులు శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభ సభలో డాక్టర్ గేయానంద్ మాట్లాడుతూ నిత్యం కరువుకు నిలయమైన అనంతపురం జిల్లా పౌర ఉద్యమాలకు పెట్టింది పేరు అని అన్నారు. మానవహక్కుల వేదిక ఉద్యమంతో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా పంచుకున్నారు. 2009లో అనంతపురంలో జరిగిన మానవహక్కుల వేదిక మూడవ రాష్ట్ర మహాసభల్లోనూ బాలగోపాల్‌తో కలసి పాల్గొన్నట్టు గుర్తు చేశారు. అనంతరం దేశంలో ప్రస్తుతం నెలకొన్న ఆర్థిక స్థితిగతులతోపాటు, ప్రజాఉద్యమాలను పాలకులు ఏ రకంగా అణచివేస్తున్నారన్న విషయాలను ఆయన తెలియజేశారు. ప్రజాచైతన్యంతోనే ఈ విధానాలను తిప్పికొట్టగలమని సూచించారు. ఈ మహాసభ నిర్మాణాత్మకంగా జరిగి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఓపిడిఆర్ నాయకులు రామ్‌కుమార్ పాల్గొని సౌహార్థసందేశాన్ని ఇచ్చారు. నేడు దేశంలో ప్రశ్నించే గొంతుకలను నిర్ధాక్షిణ్యంగా పాలకులు అణచివేస్తున్నారని విమర్శించారు. ఆదివాసి సమస్యలపై పోరాడే స్టాలిన్‌ను ఏరకంగా నిర్బంధించి చంపేశారన్నది చూసామని చెప్పారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాల తరపున గొంతేత్తేందుకు పౌరహక్కుల సంఘాలు మరింతగా ముందుకు పోవాల్సిన అవసరంఉందని చెప్పారు. ఈ ఉద్యమంలో కలిసొచ్చే అందరితోనూ తాము పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భుజంగరావు మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని విమర్శించారు. ఈ క్రమంలో మానవ హక్కులు సైతం హరించివేయబడుతున్నాయని అన్నారు. ప్రధానంగా అటవీసంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే క్రమంలో ఆదివాసీలను నిర్వాసితులుగా మార్చేస్తున్నారని తెలిపారు. వారి హక్కులను పాలకులు కాలరాస్తున్నారన్నారు. డెమోక్రటిక్ పీపుల్స్ ఫోరం నాయకులు శ్రీధర్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకులను ఫేక్ ఎన్‌కౌంటర్ల పేరుతోనూ, ఇతర రూపాల్లోనూ అణచివేస్తున్నారన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో చైతన్య తీసుకురావాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్, అబ్దుల్ రసూల్, ఎస్.ఎం.బాషా, జిల్లా నాయకులు సుబ్బన్న, ఆహ్వాన సంఘం నాయకులు దాదా గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మహాసభ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, వేదికమీద కూర్చొన్న ప్రముఖులు

నగరంలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న నాయకులు, తదితరులు

నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

ఆందోళనలో ఎస్ఎఫ్ఐ నాయకులు

ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబావలి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న కార్పొరేట్, ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. రెండో శనివారం సెలవు దినం అయినప్పటికీ పలు కళాశాలలు తరగతులు నిర్వహిస్తున్నాయన్న విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బావావలి ఆధ్వర్యంలో నాయకులు ఆయా కళాశాల వద్దకు వెళ్లి బంద్ చేయించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తూ మానసికంగా వేధిస్తున్న కళాశాలపైన చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు నిబంధనలు పాటించని విద్యాసంస్థల పైన చర్యలు తీసుకుంటామని పత్రికా ప్రకటనలు ఇస్తున్నారే తప్ప చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాజు, హసేన్, విశ్వనాథ్ ,హుస్సేన్, ఆఫ్రిద్ తదితరులు పాల్గొన్నారు.

రాజీమార్గమే ఉత్తమం

కక్షిదారులను విచారిస్తున్న న్యాయమూర్తులు

అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

జాతీయ మెగా లోక్ అదాలత్ లో 305 కేసులు పరిష్కారం

ప్రజాశక్తి-హిందూపురం

కక్షిదారులు కోర్టులు, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి ఇబ్బందులకు గురి కాకుండా రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం ఉత్తమమని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. స్థానిక న్యాయస్థానంలో శనివారం సీనియర్ సివిల్ జడ్జి మానిపాటి శ్రీధర్, జూనియర్ సివిల్ జడ్జి రాజ్యలక్ష్మితో కలిసి అదనపు జిల్లా జడ్జి జాతీయ మెగా లోక్ అదాలత్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోవడం వల్ల కక్షలకు, ఘర్షణలకు తావు లేకుండా ఉంటుందన్నారు. అదే విధంగా లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవడం ద్వారా ఆర్థిక భారం కూడా ఉండదన్నారు. కక్షిదారులు ఇబ్బందులకు గురికాకుండా నేరుగా కోర్టుకు వచ్చి కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించుకుంటే ఎలాంటి సమస్యలు ఉండవన్నారు. శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో మూడు ప్రత్యేక బెంచ్‌లను ఏర్పాటు చేసి 305 కేసులను పరిష్కరించారు. అక్రమ ఇసుక రవాణాకు సంబంధించి 43 కేసులను పరిష్కరించి నిందితులకు రూ. 88 వేల అపరాధ రుసుం విధించారు. అదే విధంగా 93 మద్యం అక్రమ రవాణా కేసులు పరిష్కరించి నిందితులకు రూ. 4,23,160 జరిమానా విధించారు. 84 ఐపిసి కేసులకు సంబంధించి రూ.11,400 జరిమానా విధించారు. దీనికి తోడు రెండు ప్రమాద బీమా కేసులు పరిష్కరించి బాధితులకు రూ.15,50,000 ఇప్పించారు, మరో 27 సివిల్ కేసులను పరిష్కరించారు. అదేవిధంగా బ్యాంకులకు బకాయిలు ఉన్న బాధితుల నుండి రూ.18,26,400 చెల్లింపులు చేయించారు. దీనికి తోడు ఒక క్రిమినల్ రివిజన్ కేసుకు సంబంధించి బాధితులకు రూ.6,50,000 చెల్లించేలా చేశారు. మరో 24 చిన్నపాటి తగాదా కేసులను పరిష్కరించి బాధితులకు రూ.10,900 జరిమానా విధించారు. హాజరైన కక్షిదారులకు, న్యాయవాదులకు కెనరా బ్యాంక్ సహకారంతో భోజన సౌకర్యం కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో లోక్ అదాలత్ సభ్యులు సుదర్శన్, సంతోషి కుమారి, కళావతి, వేణుగోపాల్, గోపాలకృష్ణ, అంజనమ్మ, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, శ్రీనివాస్ రెడ్డి, ఏపీపీలు ఇందాద్, నగేష్‌తోపాటు ఆయా బ్యాంకుల మేనేజర్లు, న్యాయవాదులు, లోక్అదాలత్ సిబ్బంది శారద, హేమావతి తదితరులు పాల్గొన్నారు.

పాత్రికేయులపై దాడిని నిరసిస్తూ ర్యాలీ

నిరసన వ్యక్తం చేస్తున్న పాత్రికేయులు

ప్రజాశక్తి-హిందూపురం

పులివెందుల నియోజకవర్గంలో నీటి సంఘాల ఎన్నికల కవరేజ్ కు వెళ్లిన పాత్రికేయులపై కొంత మంది మూకుమ్మడిగా దాడి చేసి గాయపరచడాన్ని ఖండిస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. దాడిచేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులపై దాడి చేయడమే కాకుండా కెమెరాలను, సెల్ ఫోన్లను లాక్కొని పగులగొట్టడం తీవ్రంగా పరిగణించాలన్నారు. జర్నలిస్టులపై దాడులపై నియంత్రణ కమిటీలను ప్రభుత్వం వెంటనే నియమించాలని. రాష్ట్రంలో పాత్రికేయులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ సర్కిల్ లో నిరసన తెలిపి, అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు.

మెస్‌ఛార్జీలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-హిందూపురం

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనారిటీ వసతి గృహాలలో చదువుతున్న విద్యార్థులకు ఏడు నెలలుగా పెండింగ్ లో ఉన్న మెస్, కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆసంఘం నాయకులు కేశవ, శ్రీరాములు, మూర్తి, నరసింహులు మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వసతి గృహాలు 2733 ఉండగా వాటిలో 3,13,695 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై ఆరు నెలలు పూర్తి కావస్తున్నా వీరికి ప్రభుత్వం నుంచి రావాల్సిన మెస్ చార్జీలు నేటి వరకు విడుదల కాలేదన్నారు. అలాగే గత విద్యా సంవత్సరం మూడు నెలల వరకు కొన్ని హాస్టల్స్ కు బిల్లులు విడుదల కాలేదన్నారు. ప్రస్తుతం చలికాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో హాస్టళ్లలో చదువుతున్న ప్రతి విద్యార్థికి బెడ్ సీట్లు, మూడు జతల యూనిఫాం, ప్లేట్లు, పెట్టెలు, బకెట్లు,మగ్గులు అందించాలని డిమాండ్ చేశారు. హాస్టళ్ల నిర్వహణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న మెస్ బిల్లులు విడుదలకు చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘం నాయకులు జగదీష్,కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల దాడులు

ప్రజాశక్తి-హిందూపురం

అనంతపురం జిల్లా ప్రోహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ పి. నాగమద్దయ్య ఆదేశాల మేరకు హిందూపురం ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శనివారం విస్తృత దాడులు నిర్వహించి కర్నాటక మద్యం, ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సిఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. లేపాక్షి నుండి నగరిగెరకు వెళ్లే ప్రధాన రహదారిలో హంద్రీనీవా బ్రిడ్జ్ వద్ద కల్లూరు కు చెందిన బోయ రమేష్, అలాగే పట్టణ పరిధిలోని శ్రీ కంఠపురం వద్ద షేక్ హైదర్‌ను అరెస్టు చేసి రిమాండ్ పంపినట్లు తెలిపారు. అలాగే వారి నుండి రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.. దీనికి తోడు 7 బాక్సుల కర్నాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న వాటి విలువ రూ.5.50 లక్షలుఉంటుందన్నారు. ఈ దాడుల్లో ఎస్ఐ ఫరూక్, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, సతీష్, వెంకటేశ్వర్లు, కానిస్టేబుళ్లు సుధాకరెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగధామ, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సీఐ వివరించారు.

మైనార్టీల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ సలహాదారులు ఎం.ఎ. షరీఫ్

ప్రజాశక్తి - అనంతపురం

రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు మహమ్మద్ అహ్మద్ షరీఫ్ తెలిపారు. శనివారం ఉదయం అనంతపురం జిల్లా పరిషత్‌లోని డిఆర్‌సి సమావేశ హాల్ లో తెలుగుదేశం పార్టీ సీనియర్ మైనారిటీ నాయకులు అల్ హజ్ ఎం.ఏ. షరీఫ్‌కు ఉమ్మడి అనంతపురం జిల్లాలోని వివిధ ముస్లిం మైనారిటీ సంఘాలు ,మత పెద్దలు , ప్రభుత్వ ఖాజీలు, క్రిస్టియన్ మైనార్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు ఆత్మీయ సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎం.ఎ. షరీఫ్ మాట్లాడుతూ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ముస్లిం సమాజం టిడిపికి మద్దతు పలకడం వల్లే గొప్ప మెజారిటీతో ప్రభుత్వం ఏర్పాటైందని అన్నారు. కూటమి ప్రభుత్వం ముస్లిం సమాజం అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకొని ప్రణాళికాబద్ధంగా అమలు చేస్తోందన్నారు. గత ప్రభుత్వంలో పాలకులు ముస్లిం మైనార్టీల సంక్షేమాన్ని విస్మరించారని విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం రాష్ట్రంలో ముస్లింల సంక్షేమం అభివృద్ధి కోసం గతంలో ఎన్నడు లేని విధంగా రాష్ట్ర బడ్జెట్లో రూ.4,376 కోట్లు నిధుల కేటాయింపు చేసిందని చెప్పారు. అంతేగాక మైనార్టీ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, డీఎస్సీ కోచింగ్ తదితర కార్యక్రమాలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కేంద్రం తీసుకున్న వక్ఫ్ చట్టం సవరణ నిర్ణయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సరైన నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. రానున్న రోజుల్లో కూడా ముస్లింలకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలుగుదేశం పార్టీతోనే మైనార్టీల అభివృద్ధి సాధ్యమని షరీఫ్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా వచ్చిన వారితో వివిధ సమస్యలతో కూడిన వినతులను ఆయన స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు సాలార్ భాష ,గౌస్ మొహిద్దిన్, ఫిరోజ్, తాజ్ , బాబా ఫక్రుద్దీన్, మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ మొహమ్మద్ , క్రిస్టియన్ మైనారిటీ సంఘాల ప్రతినిధులు స్వామిదాస్, కార్పొరేటర్ బాబా, ముస్తఫా మౌలానా, మౌలానా ప్రభుత్వ ఖాజీహారున్, ఇస్మాయిల్, సైఫుద్దీన్, వివిధ ముస్లిం మైనార్టీ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారులు ఎం.ఎ. షరీఫ్

ఉపాధి ఆశలు నెరవేరేనా.. ?

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అధికారంలోకి వచిక్చన కూటమి ప్రభుత్వం అభివృద్ధి అంశంపై పెద్దఎత్తున ప్రచారం చేపడుతోంది. కొత్తగా పరిశ్రమలను తీసుకొస్తామన్న హామీలను ఇస్తూ వస్తోంది. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ ఈ అంశాన్నే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. అంతేకాకుండా ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాలను గుర్తించి పారిశ్రామిక క్లస్టర్లను ప్రకటించారు. అయితే ఇవి చాలా వరకు గతంలోనే గుర్తించినవిగా ఉండటం గమనార్హం. 2014కు ముందు నుంచే పరిశ్రమల పేరుతో రైతుల నుంచి భూములు తీసుకున్నవే ఉన్నాయి. లేపాక్షి నాలెడ్జ్ హబ్ స్థలాన్ని ఇప్పుడు క్లస్టర్‌గా చెబుతున్నారు. అయితే ఇక్కడ సేకరించిన భూమి 2009కు ముందే కావడం గమనార్హం. 8844 ఎకరాలను సేకరించి పరిశ్రమలు ఏర్పాటు చేయకుండానే తాకట్టు పెట్టి రూ.700 కోట్లు రుణం తీసుకున్నారు. అంతేకాకుండా మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అవినీతి కేసుల్లో ఈ ఆస్తులను ఎన్‌ఫోర్సుమెంటు సంస్థ జప్తు చేసి ఉంది. ఈ స్థలం ఇప్పటికీ వృధాగా పడి ఉంది. పరిశ్రమలు రాలేదు. నిర్వాసితులకు ఉపాధి లేక బెంగళూరు నగరానికి చాలా మంది వలస వెళ్లి ఉన్నారు. ఇప్పుడు ఈ స్థలంలో ఈ ప్రభుత్వం ఎటువంటి పరిశ్రమలను తీసుకొస్తుందో చూడాల్సి ఉంది. ఇకపోతే మడకశిరను ఒక క్లస్టర్‌గా ప్రకటించారు. వెయ్యి ఎకరాల్లో ఏర్పాటు చేస్తామని చెబుతుండగా ఇది కూడా 2014కు ముందే సేకరించారు. ఇక్కడా పరిశ్రమల ఏర్పాటు జరగలేదు. 2014లో తెలుగుదేశం అధికారంలోకి వచ్చాక కూడా ఇక్కడ ఏర్పాటు చేయనున్నట్టు హడావుడి నడిచింది. ఆచరణకు మాత్రం నోచుకోలేదు.అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం ప్రాంతంలో తిమ్మసముద్రంలో, డీ.హీరేహళ్ తదితర ప్రాంతాల్లోనూ ఇది వరకు భూసేకరణ చేసి ఉన్నారు. కాని ఒక్క పరిశ్రమ ఇంత వరకు రాలేదు. అంతకు మునుపు ప్రకటించి, ఒప్పందాలు జరిగిన కుదురేముఖ్ ఉక్కు పరిశ్రమ కూడా కార్యరూపం దాల్చలేదు 2012లో నేమకల్లు వద్ద ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. అయితే ఆ తరువాత అది బుట్టదాఖలైంది. ఈ ప్రాంతంలో విలువైన ఇనుప ఖనిజం కూడా ఉంది. అయినా ప్రభుత్వాలు దీనిపట్ల దృష్టి సారించలేదు. గతంలో మూతబడిన గుంతకల్లు స్పిన్నింగు మిల్లును తెరిపిస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. అయితే ఇవేవి ఆచరణకు నోచుకోవడం లేదు. కాని అధికారంలోకి వచ్చిన వెంటనే పాలక పార్టీలు పెద్దఎత్తున ఉపాధిని కల్పిస్తున్నట్టు ప్రచారాలు చేయడం జరుగుతూ వస్తోంది. దశాబ్దకాలంలో వచ్చిన పెద్ద పరిశ్రమ ఏదంటే కియా ఒక్కటే కావడం గమనార్హం. స్థానికంగా ఉపాధి అవకాశాల్లేక అనేక మంది యువత బెంగళూరు, హైదరాబాద్ నగరాలకు వలస పోతున్నారు. ఉపాధి అవకాశాలు స్థానికంగా కల్పించే పరిశ్రమలు ఎప్పటికి కార్యరూపం దాలుస్తాయన్నది చూడాల్సి ఉంది.

ప్రజాశక్తి
www.prajasakti.com

సజావుగా సాగునీటి సంఘాల ఎన్నికలు

జిల్లా వ్యాప్తంగా శనివారం చెరువులు, డిస్ట్రిబ్యూటరీలకు నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిశాయి. దాదాపు అన్ని చోట్ల ఏకగ్రీవం అయ్యాయి. ఒక్కో చెరువుకు ఆరుగురు మెంబర్లను ఎన్నుకుని, వారిలో అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎనున్నకున్నారు. ఎన్నికైన వారికి ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు. అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా ఎన్నికలు ముగియడంతో అధికారులు ఊపిరిపీల్చుకున్నారు.

అన్ని సంఘాలు ఏకగ్రీవం.. ఎన్నికలను బహిష్కరించిన వైసిపి..

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

నియోజకవర్గంలో 15 చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించగా పోటీ లేకపోవ డంతో టిడిపి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. ఎవరూ పోటీకి రాకపోవడంతో ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఆయా చెరువు సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులతో పాటు డైరెక్టర్లకు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఉదయం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో వారు ఎన్నికైన సభ్యులను సన్మానిస్తారు. ఈ కార్యక్రమానికి ఆయా మండలాల నాయకులు, ఎన్నికైన సభ్యులు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

పుట్టపర్తి రూరల్ : ఎనుములపల్లి-చీమిరాల సుధాకర్, యనమల గంగిరెడ్డి, మెంబర్లుగా కడియాల వెంకటేసు, బాబిరెడ్డి, తమ్మిశెట్టి రవీంద్రనాథ్, చాకల పోతన్న. వెంగళమ్మ చెరువు-ముత్తే వెంకటరాముడు, లక్ష్మీనారాయణ, సభ్యులుగా వెంకటరమణ, కుమ్మర నారాయణ, ఎంకె.రామ్మోహన్, వెంకటేష్, బీడుపల్లి-రామ్మోహన్, గంగాధర్, మెంబర్లుగా ధనుంజయ, ఓబులేసు, వెంకటాద్రి, రామక్క, జగరాజుపల్లి-లక్ష్మి, స్వర్ణలత, మెంబరులగా రవీంద్రారెడ్డి, రామచంద్ర, వసుంధరలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీడుపల్లి సంఘం-డి.రామ్మోహన్, ఓ.గంగాద్రి, మెంబర్లుగా ధనుంజయ, కుమ్మర ఓబులేసు, చాకలి వెంకటాద్రి, రామ్మోహన్, రామక్క ఎన్నికవగా ఎన్నికల అధికారి వెంకట బ్రహ్మం పత్రాలు అందజేశారు. జగరాజుపల్లి-బుడ్డప్పగారి రవీంద్రారెడ్డి, టి.లక్ష్మి, మెంబర్లుగా రామచంద్ర, స్వర్ణలత, వసుంధరలను ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి వ్యవహరించారు.

పెనుకొండ టౌన్ : పెనుకొండ నగర పంచాయతీ పరిధిలోని కోనాపురం ముత్యాలచెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా చలపతి, ఉపాధ్యక్షులుగా రామాంజనేయులు, డైరెక్టర్లుగా నారాయణప్ప, బి.రామాంజనేయులు, ఆంజనేయులు, క్రిష్టప్పను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ శ్రీనివాసులు, ఎన్నికల సిబ్బంది, టిడిపి పట్టణ అధ్యక్షులు శ్రీరాములు, నాయకులు దత్తాత్రేయ, గోపాల్, ఈశ్వరయ్య, కౌన్సిలర్ హనుమంతు, గిరి, క్రిష్టప్ప, ప్రసాద్, వేణు, సుబ్రహ్మణ్యం, నారాయణనాయక్, సాయిరమేష్, పాల్గొన్నారు.

అగళి : మండలంలోని అగళి, కోడిపల్లి, ఇరిగేపల్లి, మధూడి, రావుడి, ఇనగలూరు, హహికెర చెరువుల ఆయకట్టు సంఘాలకు ఎన్నికలు సజావుగా నిర్వహించినట్లు తహశీల్దార్ సుబ్బారావు తెలి పారు. ముందుగా ఒక చెరువు కింద ఆరుగురు మెంబర్లను ఎన్నుకొని వారిలో అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకున్నారు. ఆ వివరాలు.. ఇనగలూరు చెరువు - నరసింహప్ప, రామచంద్రప్ప, ఇరిగేపల్లి-మంజు నాథ, తిమ్మరాయప్ప, మధూడి- ఎం.శ్రీధర్, ఎన్‌వి.రమేష్, కోడిపల్లి-శారదమ్మ, గుండమ్మ, అగళి-పిజి.మల్లికార్జున, లోకేష్, హళ్లికెర-రంగమ్మ, బి.సంపత్‌కుమార్, రావుడి-కెంచరాయప్ప, ఈరన్నలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ యాదవేంద్ర, ఈఒఆర్‌డి పద్మ, జడ్పిటిసి ఉమేష్, టిడిపి మండల కన్వీనర్ కుమార్‌స్వామి, శివకుమార్ పాల్గొన్నారు.

ధర్మవరం రూరల్ : మండలంలో పలు గ్రామాల చెరువులకు సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహించారు. రేగాటిపల్లి చెరువు అధ్యక్షునిగా జనసేన పార్టీకి చెందిన తిమ్మారెడ్డిగారి కొండారెడ్డి, ఉపాధ్యక్షునిగా అప్పిరెడ్డిగారి సాంబశివరెడ్డి, మెంబర్లుగా అప్రాచెరువు పుల్లారెడ్డి, పిక్కిలి మల్లన్న, తుమ్మల కొండారెడ్డి, పిక్కిలి చెన్నమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి ఎన్నికల అధికారులు డిక్లరేషన్ ఫారాలు అందజేశారు. ప్రతి ఒక్కరికి చిలకం మధుసూదన రెడ్డి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు. బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆకాంక్షించారు. కునుతూరు పంచాయతీలో జరిగిన ఎన్నికలో అధ్యక్షులుగా నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎస్.లక్ష్మీదేవిని ఎన్నుకున్నారు. ఎంపిడిఒ సాయి మనోహర్ ఆధ్వర్యంలో ధర్మవరం చెరువు సంఘం అధ్యక్షునిగా రేనాటి శ్రీనివాసులు, ఉపాధ్యక్షురాలిగా బి.లక్ష్మీదేవి, సభ్యులుగా నబిరసూల్, దేవత కృష్ణమూర్తి, గోరకాటి చిన్న మల్లేశ్వర్‌రెడ్డి, ఆకుల లింగమయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ధర్మవరం టౌన్ : ధర్మవరం చెరువుకు సంబంధించి జనసేన పార్టీ తరపున చిన్నూరు గ్రామానికి చెందిన ఆకుల లింగమయ్య సంఘం 6వ డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డికి స్థానిక పార్టీ కార్యాలయంలో కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చిలకం ఆకుల లింగమయ్య, అడ్డగిరి శ్యామ్‌కుమార్‌ను సత్కరించారు.

నంబులపూలకుంట : మండలంలోని ధనియాని చెరువు సాగునీటి సంఘం ఎన్నిక ఏకగ్రీవమైంది. అధ్యక్షురాలిగా పొరెడ్డి గోవిందమ్మ, ఉపాధ్యక్షురాలిగా ఈశ్వరమ్మ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మాధవరెడ్డి తెలిపారు. పెడబల్లి చెరువు సంఘం అధ్యక్షుడిగా రాజశేఖర్, ఉపాధ్యక్షుడిగా జయచంద్రా రెడ్డి, వంకమద్దిచెరువు అధ్యక్షురాలిగా లక్ష్మీనరసు, ఉపాధ్యక్షుడిగా నాగేంద్రను ఎన్నుకున్నారు

బత్తలపల్లి : తహశీల్దార్ స్వర్ణలత పర్యవేక్షణలో అప్పరాచెరువు, దంపెట్ల చెరువుల ఎన్నికలు నిర్వహించారు. అప్పరాచెరువు సంఘం అధ్యక్షులుగా కట్టుబడి ఆదినారాయణ, ఉపాధ్యక్షులుగా ముసుగు నారప్ప, నలుగురు టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఎంపిడిఒ నరసింహనాయుడు తెలిపారు. దంపెట్ల బాలదేవి చెరువు సంఘం అధ్యక్షులుగా ఉపేంద్రనాయుడు, ఉపాధ్యక్షులుగా చంద్రశేఖర్‌నాయుడు, నలుగురు టిసి మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఏవో ఓబిరెడ్డి తెలిపారు. అప్పరాచెరువు సంఘం అధ్యక్షులుగా కట్టుబడి ఆదినారాయణ ఎంపికను మంత్రి సత్య కుమార్ యాదవ్, టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్, జనసేన ఇన్‌ఛార్జి చిలకం మధుసూదన్‌రెడ్డి సహకారంతో ఏకగ్రీవం చేసినట్లు బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప తెలిపారు.

కొత్తచెరువు : మండలంలో ఉన్న 4 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. బుక్క పట్నంచెరువు-అధ్యక్షులుగా బసన్నగారి నవీన్ కుమార్, ఉపాధ్యక్షులుగా సంజీవరాయుడు, నలుగురు డైరెక్టర్లను ఎన్నుకున్నారు. కె.లోచర్లచెరువు-గంగాద్రి, పెద్దన్న, మైలసముద్రంచెరువు-అశ్వత్థ నారాయణ, రామాంజనేయులు, మైలేపల్లి చెరువు-అయ్యప్పగారి కిష్టప్ప, వెంకటమ్మ, ఈ చెరువుకు 2 డైరెక్టర్ స్థానాలకు ఒక్కో కాలువకు ఒక ఓటరు మాత్రమే ఉన్నందున వీటికి ఎన్నికలు నిర్వహించకుండా ఆపివేశారు. ఎన్నికలను తహశీల్దార్ నీలకంఠారెడ్డి, సిఐ ఇందిర పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నటరాజు, ఏవో నటరాజు, హార్టికల్చర్ ఆఫీసర్ నవీన్ కుమార్, పిఆర్ జెఈ నాగరాజు పాల్గొన్నారు.

గాండ్లపెంట : స్థానిక జడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన మండలంలోని తూపల్లి పంచాయతీలోని పొరెడ్డి చెరువు సాగునీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ముగిసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ రెడ్డి తెలిపారు. అధ్యక్షునిగా పి.రామిరెడ్డి, ఉపాధ్యక్షునిగా సిఎస్.హైదరవలి, టిసిలుగా పి.అంజిరెడ్డి, ఎ.రామిరెడ్డి, ఎం.రవి, చిన్నకృష్ణారెడ్డిలను ఎన్నుకున్నారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా తహశీల్దార్ బి.బాబురావు, ఇరిగేషన్ జేఈ అరుణ వ్యవహరించారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఓబుళదేవరచెరువు : ఓడిచెరువు అధ్యక్షుడిగా బి.జయన్న, ఉపాధ్యక్షుడిగా టి.సమీవుల్లా, ఎన్నికయ్యారు. సభ్యులుగా బుక్ స్టాల్ అశోక్, మునెప్ప, బాబాఫకృద్దీన్, వెంకటస్వామి. చౌడేపల్లి చెరువు అధ్యక్షుడిగా వెంకటరమణ, ఉపాధ్యక్షుడిగా లక్ష్మీపతిరెడ్డి, సభ్యులుగా ఆంజనేయులు, హనుమంతరెడ్డి, ఈశ్వరయ్య, హనుమంతరెడ్డిలను ఎన్నుకున్నారు. అన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఆర్ఐ తహశీల్దార్ అనంతాచారి, ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, సెక్రటరీ మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ జయచంద్ర, నాయ కులు పిట్టా ఓబుల్‌రెడ్డి, అంజనప్ప, షాను, నిజాం, జోలి బాబా, మాబాషా, రామంజి పాల్గొన్నారు.

కదిరి టౌన్ : రూరల్ మండలంలోని పట్నం, ముత్యాలచెరువు, కుమ్మరవాండ్లపల్లి, మోటుకుపల్లి పంచాయతీల్లోని చెరువుల అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. కుమ్మరవాండ్లపల్లి చెరువు- ప్రభాకర్, గట్టికుప్ప రామాంజనేయులు, మెంబర్లుగా గంగులప్ప, సూరినేని భాస్కర్, సూరినేని పాపయ్య. పట్నం-ఎం.రమణనాయక్, బి.శీనునాయక్, మెంబర్లుగా ఎం.సుధాకర్, రంగప్ప, పెద్దిరాజు, కుల్లాయప్ప. ముత్యాలచెరువు-ఉపేంద్ర, సి.రామచంద్ర, మెంబర్లుగా కొలేపల్లి చంద్రాయుడు, వక్కల ఆంజనేయులు, లింగాల జయరామిరెడ్డి, లింగాల బాలిరెడ్డిలను ఎన్నుకున్నారు.

సోమందేపల్లి : సోమందేపల్లి చెరువు సంఘం అధ్యక్షులుగా వి.నారాయణ, ఉపాధ్యక్షులుగా సాయినాథ్, చల్లాపల్లి-సంజీవరెడ్డి, లోకేష్. చాలకూరు-లక్ష్మీనరసప్ప, భాగ్యమ్మ. పందిపర్తి-అశ్వర్థప్ప, రామకృష్ణారెడ్డి. మంచేపల్లి-ఆదినారాయణప్ప, లక్ష్మీనారాయణప్ప. నడింపల్లి-సాదిరి మహేష్, శివయ్య. ఈదులబల్లాపురం-కిష్టప్ప, నరసింహులు. మండ్లి-ఆనందప్ప, ఆంజనేయులు. తుంగోడు-జయ చంద్రారెడ్డి, కిష్టప్ప. ముద్దపుకుంట-ఎంఆర్.నాగరాజు, పి.ఆంజనేయులు. రూకలపల్లి-ఆంజనేయులు, చిన్నప్ప. బ్రహ్మసముద్రం-శ్రీరాములు, తిమ్మయ్య. మాగేచెరువు-ఎం.తిమ్మయ్య, కె.తిమ్మయ్య. సుద్ద కుంటపల్లి-కెఎం.తిమ్మయ్య, నాగరాజు. వెలదడకల-దయానందరెడ్డి, రవీందర్‌రెడ్డి. జూలు కుంట- వెంకటేశులు, హనుమంత రాయుడు. మేకలపల్లి-వెంకటేశులు, హట వెంకటేశులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారిని స్థానిక టిడిపి కార్యాలయంలో మంత్రి సవిత సన్మానించారు. అనంతరం మంత్రిని టిడిపి మండల కన్వీనర్ సిద్ధిలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, నీరుగంటి చంద్ర, కిష్ట, హరికృష్ణ తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు రామకష్ణ, శ్రీనివాస్ రెడ్డి, వడ్డి శీన, మాజీ ఎంపీపీ వెంకటేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండలంలోని కె.పూలకుంట, పంతులు చెరువు నీటి సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగినట్లు తహశీల్దార్ రవికుమార్, ఎంపిడిఒ రఘునాథగుప్తా తెలిపారు. కె.పూలకుంట చెరువు-జెరిపిటి ఆజప్ప, ఎం.శివశంకర్‌రెడ్డి, మెంబర్లుగా నాగరాజు, ఓబుళప్ప, మల్లికార్జున, టి.రామప్ప. పంతులుచెరువు-నారాయణ, నర్సింహులు, మెంబర్లుగా టి.చంద్రశేఖర్, టి.రామచంద్ర, ఈ.వెంకటరమణ, ఈ.హరినాథ్ రెడ్డి ఎన్నికైనట్లు తెలిపారు.

మడకశిర : రొళ్ల మండలంలోని 5 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. కె.బ్యాడిగెరె-సిద్ధగంగమ్మ, రవిశంకర్. కాకి-బ్యాటప్ప, ధరణేంద్రప్ప. రొళ్ల - నంజేగౌడ్, చంద్రమౌళి. ఎం.రాయపురం-ఈరన్న, శివకుమార్. హునిసేకుంట- శంకర్, ఆర్.తిమ్మరాయప్ప ఎన్నికయ్యారు.

గుడిబండ : మండలంలోని 9 చెరువులకు అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నికున్నట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, నాయకులు మంజునాథ్, లక్ష్మీనారాయణ, శివకుమార్, లక్ష్మీనర్సప్ప, ఈరన్న పురుషోత్తం, బాలేపల్లి రాజు, భీమరాజు, షబ్బీర్, క్రిష్టప్ప, ఈరన్న, సన్నమారప్ప, నజీర్, శశిధర్, శ్రీరామప్ప, అధికారులు, పాల్గొన్నారు.

రొద్దం : మండలంలోని 14 చెరువులకు అధికారులు ఎన్నికలు నిర్వహించారు. 12 చెరువులకు సజావుగా ఎన్నికలు జరగ్గా, మొలకలచెరువు, తురకలాపట్నం చెరువులకు టిడిపిలోనే పోటీ నెలకొనడంతో మధ్యాహ్నం వరకూ ఎన్నిక జరగలేదు. దీంతో ఆ పార్టీ మండల నాయకులు అక్కడికి చేరుకుని ఇరు వర్గాలకు సర్ది చెప్పి ఎన్నిక నిర్వశించారు. మొలకలచెరువు ఎన్నికలలో కొద్దిపాటి గొడవ నెలకొంది. కార్యక్రమంలో అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : మండలంలోని గూనిపల్లి, అగ్రహారం చెరువులకు అధికారులు సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించగా డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అగ్రహారం చెరువు సంఘం అధ్యక్షరాలిగా చెన్నమ్మ, ఉపాధ్యక్షురాలిగా లక్ష్మీదేవి, గూనిపల్లి చెరువు అధ్యక్షుడిగా నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గంగాద్రి ఎన్నికయ్యారు. జిల్లాలనే అతిపెద్ద చెరువు అయిన బుక్కపట్నం చెరువు సంఘం ఉపాధ్యక్షుడిగా దేవిశెట్టి సంజీవరాయుడు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, జనసేన పార్టీ ఇన్‌ఛార్జి పత్తి చంద్రశేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ షాబుద్దీన్, ఈఓఆర్‌డి అశోక్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

దేవిశెట్టి సంజీవ రాయుడు

లేపాక్షి : మండలంలోని 14 చెరువులకు ఎన్నికలు జరిగాయి. కంచిసముద్రం-గంగాధరప్ప, మద్దిపిచెరువు-అశ్వర్థరెడ్డి. కొండూరుచెరువు-ఈడిగ సూరి. లేపాక్షి-సంజీవప్ప, ఆంజనేయులు, పులిమితి చెరువు-ఇబ్రహీం. చోళసముద్రం-సరోజమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తహశీల్దార్ సౌజన్యలక్ష్మి తెలిపారు. సిఐ జనార్దన్ ఆధ్వర్యంలో బందోబస్త్ నిర్వహించారు. ఎన్నికైన అధ్యక్షులు మాట్లాడుతూ చెరువుల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, నాగరాజు, చంద్ర, గంగిరెడ్డి, రామంజి పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : జిల్లాలో మొత్తం 214 మైనర్ సాగునీటి సంఘాలు ఉండగా పూర్తిగా టిడిపి మద్దతుదారులే ఏకగ్రీవం ఎన్నికయ్యారు. ఒకటి రెండు చోట్ల వైసిపి మద్దతుదారులు పోటీలో ఉండడానికి ప్రయత్నించి చివరకు విరమించుకున్నారు. సంఘానికి ఆరుగురు చొప్పు మొత్తం 1284 మంది డైరెక్టర్లుగా ఏకగ్రీవంగా ఎన్నుకయ్యారు. వారిలో అధ్యక్ష, ఉపాధ్యక్షులను డైరెక్టర్లు ఎన్నుకున్నారు. మొత్తం 214 మైనర్ సాగునీటి సంఘాలు ఏకగ్రీవమైనట్లు మైనర్ ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాధాకృష్ణ తెలిపారు.

ధర్మవరం రూరల్ : ధర్మవరం చెరువు-రేనాటి శ్రీనివాసులు, రావులచెరువు-వరిమడుగు లక్ష్మిరెడ్డి, పోతుకుంట - రాకెట్ల లక్ష్మన్న, చింతలపల్లి-పెద్దకాటమయ్య, సిసి.కొత్తకోట-నారపరెడ్డి, గొట్లూరు-చంటన్న, కట్టకిందపల్లి-నరసింహారెడ్డి లను ఎన్నుకున్నారు.

నల్లమాడ : మండలంలోని రెడ్డిపల్లి, చారుపల్లి చెరువులకు ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. రెడ్డిపల్లి-టిడి.జనార్దన్‌రెడ్డి, దయ్యాల లక్ష్మీనారాయణమ్మ, చారుపల్లి మాధవరాయని చెరువు-బడా మధుసూదన్‌రెడ్డి, ముక్తాపురం క్రిష్టప్ప ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మైలేశంకర్, నాయకులు పాల్గొన్నారు.

తాడిమర్రి : మండంలోని ఎం.అగ్రహారం చెరువు సంఘం అధ్యక్షురాలిగా బి. నారాయణమ్మ ఎన్నికయ్యారు.

పరిగి : మండలంలో 9 నీటి సంఘాలకు జల వనరుల శాఖ యోగానంద, లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. బీరేపల్లి, నరసాపురం, సిరికులం నీటి సంఘాలకు అధ్యక్షుడిగా నీలకంఠారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కిష్టప్పను ఎన్నుకున్నారు. పరిగి-శివసుబ్రహ్మణ్యం, అచ్చప్ప. కొడిగెనహళ్లి -రఘునాథ్, ఆనంద్‌కుమార్, ఊటకూరు-దాన నరసింహారెడ్డి, శ్రీరామప్ప, మోదా-నీరుగంట నరసిం హప్ప, సురేష్ బాబు, పుట్టగొర్లపల్లి-అశ్వత్థనారాయణ, వెంకటేశులు. గొరవనపల్లి-నంజుండగౌడ, చంద్రశేఖర్. ఎర్రగుంట-ఆదినారాయణ, చిన్ననరసయ్య. విట్టపల్లి-సత్యనారాయణరెడ్డి, మల్లికార్జున ఎన్నికయ్యారు.

హిందూపురం : నియోజకవర్గంలో హిందూపురం రూరల్ మండలం 21, లేపాక్షి 14, చిలమత్తూరు 9, తో పాటు పెనుగొండ నియోజకవర్గం పరిగి మండల వ్యాప్తంగా ఉన్న 9 సాగు నీటి ఆయకట్టు సంఘాల ఎన్నికల్లో అధికార పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బత్తలపల్లి : డిక్లరేషన్ పత్రాలు అందుకుంటున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులు..

ధర్మవరం : నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సత్కరించిన నాయకులు

కదిరి : నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సత్కరించిన నాయకులు..


పెనుకొండ : డిక్లరేషన్ పత్రాలు చేపుతున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులు

రొద్దం : డిక్లరేషన్ పత్రాలు అందుకుంటున్న అధ్యక్ష, ఉపాధ్యక్షులు..

సోమందేపల్లి : నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను సత్కరించిన మంత్రి

ఎన్నికల అధికారులపై ఎంపి వర్గీయుల ఫిర్యాదు

పెనుకొండ టౌన్ : రొద్దం మండలంలోని కోగిర ఎన్నికల్లో ఎన్నికల అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారని ఎంపి బికె.పార్థసారథి వర్గీయులు ఆర్డీవో ఆనంద్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు కె.నాగేంద్రరావు, తదితరులు మాట్లాడుతూ ఎస్ఐ బెదిరింపు ధోరణిత తమపై దురుసుగా ప్రవర్తించారని తెలిపారు. మంత్రి సవిత వర్గానికి అనుకూలంగా వ్యవహరించారని వాపోయారు. నామినేషన్ వేసేందుకు లోపలికి వెళ్లకుండా మంత్రి వర్గీయులు అడ్డుకున్నా రని తెలిపారు. ఎన్నికను రద్దు చేసి మరోసారి శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో జి.భాస్కర్‌రెడ్డి, ఎ.అంజనప్ప, జి.లక్ష్మిరెడ్డి, ఎం.నాగభూషణ, బి.రామకృష్ణ, ఎం.రామలింగప్ప, పి.ఆంజనేయులు, ఎస్.గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

రాజీ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కార వేదిక

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

రాజీ కాదగ్గ కేసులకు లోక్ అదాలత్ చక్కటి పరిష్కారం చూపుతుందని పుట్టపర్తి జూనియర్ సివిల్ జడ్జి కె.రాకేష్ తెలిపారు. పట్టణంలో శనివారం జడ్జి రాకేష్ అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో పలు కేసులను పరిష్కరించి కక్షిదారులను రాజీ చేశారు. జడ్జి మాట్లాడుతూ కేవలం చిన్న తగాదాలు, మనస్పర్థలు, పట్టింపులకు పోయి కేసులు నమోదు చేసుకొని ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరిగి నష్టపోకుండా కక్షిదారుల మధ్య రాజీ కుదర్చడం ద్వారా కేసులకు పరిష్కారం చూపుతున్నామన్నారు. తద్వారా కక్షిదారుల మధ్య సత్సంబంధాలు ఏర్పడి గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి దోహదం కలుగుతుందన్నారు. లోక్ అదాలత్‌లో సత్వర న్యాయం జరుగుతుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, లోక్ అదాలత్ సభ్యులు రాజేంద్రప్రసాద్‌రెడ్డి, నాగేంద్ర, నిడిమామిడి శ్రీనివాసులు, లెక్కల యదుభూషణ్, ఇందిర, పూజారి ప్రసాద్, చల్లా చంద్రశేఖర్, భారతిరెడ్డి, కుంచెపు శ్రీనివాసులు, ఝాన్సీరాణి, అరుణ్, కిరణ్, మౌనిక, కోర్టు క్లర్కులు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : స్థానిక కోర్టు ఆవరణలో మండల న్యాయ సేవ అధికార సంస్థ, సీనియర్ సివిల్ జడ్జి ఎస్.జయలక్ష్మి అధ్యక్షతన జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి 259 కేసులను పరిష్కరించారు. ఇందులో శివప్రసాద్, రవీంద్ర, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ప్రతిమ, చక్రినాయక్, ఆంజనేయులు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి మీనాక్షి సుందరి, కాలేనాయక్ పాల్గొన్నారు. టౌన్ సిఐ నారాయణరెడ్డి కక్షిదారులకు భోజన సదుపాయం కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు నాగేంద్రరెడ్డి, కార్యదర్శి సురేంద్ర, సీనియర్ న్యాయవాదులు కృష్ణమూర్తి, గురులింగస్వామి, సుబ్బరాజు గుప్తా, సత్యనారాయణ గుప్తా ,జూనియర్ న్యాయవాదులు, బ్యాంకు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లోక్ అదాలత్‌లో పాల్గొన్న జడ్జి రాకేష్, న్యాయవాదులు

పెనుకొండలో ఘనంగా సర్వమత సమ్మేళనం



సర్వమత సమ్మేళనంలో మాట్లాడుతున్న మైనారిటీ వ్యవహారాల సలహాదారు షరీఫ్

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

పట్టణంలో ప్రసిద్ధిగాంచిన బాబయ్యస్వామి గంధం సందర్భంగా శనివారం పెద్దదివాన్ ఖానా వద్ద దర్గా పీఠాధిపతి తాజ్ బాబా ఆధ్వర్యంలో నేషనల్ ఇంటిగ్రేషన్ సెమినార్‌ను ఘనంగా నిర్వహిం చారు. సర్వమత సమ్మేళనానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ప్రభుత్వ మైనార్టీ సలహాదారు షరీఫ్, గజల్ శ్రీనివాస్, తదితరులు హాజరయ్యారు. తాజ్ బాబా మాట్లాడుతూ ప్రపంచమంతా శాంతిని వ్యాపింపజే యడంతో పాటు ప్రచారం చేయాలనే ఉద్దేశ్యంతో 35 ఏళ్లుగా సర్వమత సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భారతీయ నేషనల్ ఇంటిగ్రేషన్ ఫౌండేషన్‌ని స్థాపించామని ఈ ఫౌండేషన్‌ని రవిశంకర్ గురూజీ, జస్జోత్‌సింగ్, జాన్‌ప్రియనాథ్, జంపు శ్రీనివాసులు, జాబిలి చాంద్‌బాషా, ఉమర్ ఫారూక్‌ఖాన్ తదితరులతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. షరీఫ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు దేశం నలమూలలా జరగాలని, అందుకు నా వంతు సహకారం ఉంటుందని తెలిపారు. అనంతరం 30 మందికి పెనుకొండ దర్గా నేషనల్ ఇంటిగ్రేషన్ అవార్డు ప్రదానం చేశారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిఐ రాఘవన్, ఎస్ఐలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో మత గురువులు, పెద్దలు, పాల్గొన్నారు.

భక్తులకు మంత్రి అన్నదానం

పెనుకొండ : ఉరుసులో పాల్గొన్న భక్తులకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత భోజన వసతి ఏర్పాటు చేశారు. మంత్రి భక్తులకు భోజనం వడ్డించారు. ఆమె మాట్లాడుతూ ఉరుసులో ఏటా అన్న దానం ఏర్పాటు చేస్తున్నామని, భక్తుల ఆకలి తీర్చడం ఎంతో ఆనందం ఇస్తుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ నాయకులు దాదు, షౌకత్, టిడిపి పట్టణ కన్వీనర్ శ్రీరాములు పాల్గొన్నారు.

ఎవరు తప్పు చేసినా సహించం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి టౌన్

రాజకీయ పార్టీల ముసుగులో ఎవరు తప్పు చేసినా ఊరుకోబోమని, పార్టీలకు అతీతంగా కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హెచ్చరించారు. పట్టణంలోని తన కార్యాలయం లో శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. కొందరు నాయకులు రాజకీయ పార్టీల ముసుగులో ప్రభుత్వ భూములు కబ్జా చేస్తూ, అక్రమాలకు పాల్పడుతూ చలామణి అవుతున్నారన్నారు. వారిలో మార్పు రావాలని హితవు పలికారు. కూటమి భాగస్వామ్య పార్టీలకు చెందిన నాయకులైనా తప్పు చేస్తే చర్యలు తప్పవన్నారు. పట్టణ అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే రాజకీయంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు బురదజల్లడం తగదన్నారు. చేసిన మంచిని ప్రజలకు వివరిస్తానని స్పష్టం చేశారు. నియోజకవర్గ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రజలు ఎమ్మెల్యేగా గెలిపించారని, వారి కోసం నిరంతరం పని చేస్తున్నానని చెప్పారు. కొందరు స్వార్థపరులు అధికారం రాగానే అడ్డగోలుగా ప్రభుత్వ భూములు కాజేశారని, ఏ పార్టీకి చెందిన నాయకులైనా చట్టం ముందు సమానమే అన్నారు.

రాష్ట్రస్థాయి జంప్‌రోప్ పోటీలు

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

స్థానిక విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం జిల్లా జంప్ రోప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. రెండు రోజులు జరిగే పోటీలకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. అసోసియేషన్ కార్యదర్శి సుబ్బయ్య మాట్లాడుతూ ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు అర్హత సాధిస్తారన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఇస్మాయిల్, కార్యదర్శి హనుమంతునాయక్, పాఠశాల కస్పాండెంట్ ఫకృద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

యాచకులకు దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని రైల్వేస్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, ఆలయాల వద్ద ఉన్న 50 మందికి పైగా యాచకులకు శనివారం శ్రీసత్యసాయి సేవా సమితి సభ్యులు దుప్పట్లు పంపిణీ చేశారు. సమితి నిర్వాహకులు మాట్లాడుతూ పుట్టపర్తి సత్యసాయిబాబా ఆశీస్సులతో తాము పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దాతల సహాయ, సహకారాలతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం, అల్పాహారం, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం చలికాలం కావడంతో యాచకులకు దుప్పట్లు పంపిణీ చేశామన్నారు.

ఘనంగా కనకదాసు జయంతి వేడుకలు

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని నారనాగేపల్లి, చిన్నమంతూరు గ్రామాల్లో శనివారం కనకదాసు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నారనాగేపల్లి గ్రామంలో కురుబ సామాజికవర్గం ప్రజలు ప్రతి ఇంటి నుంచి ఒక జ్యోతిని తీసుకొచ్చి గ్రామ నడిబొడ్డున ఉన్న కనకదాస విగ్రహానికి సమర్పించారు. పార్టీలకు అతీతంగా గ్రామంలో ఉన్న ఆలయాల్లో పూజలు నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో టిడిపి, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతులు తీసుకెళ్తున్న కురుబ సామాజిక వర్గం ప్రజలు

రైలు కిందపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలో 60 ఏళ్ల వయసు కలిగిన వ్యక్తి రైలు కింద పడి మృతి చెందినట్లు రైల్వే ఎస్ఐ బాలాజీ నాయక్ తెలిపారు. గుర్తుతెలియని ఆ వ్యక్తి 13వ తేదీ రాత్రి హిందూపురం-దేవరపల్లి రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ పై గాయాలతో ఉండగా విధి నిర్వహణలో ఉన్న లోకో పైలెట్ సమాచారం ఇచ్చారన్నారు. దీంతో సంఘటన స్థలాన్ని చేరుకుని పరిశీలించగా అప్పటికి ఆ వ్యక్తి మృతి చెందినట్లు చెప్పారు. మృతుని జేబులో ఎలెక్ట్రికల్ టెస్టర్, ఇన్సులేషన్ టేపు, బ్లేడు ఉన్నాయన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వ్యక్తులు హిందూపురం రైల్వే పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

ఆలయంలో చోరీ.. దొంగ పట్టివేత

ప్రజాశక్తి-లేపాక్షి

మండలంలోని పులమతి గ్రామంలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి హుండీని పగలగొట్టి చోరీకి పాల్పడ్డాడు. గమనించిన గ్రామస్తులు ఆ వ్యక్తిని బంధించి అతడి నుంచి రూ. 20 వేలు స్వాధీనం చేసుకుని లేపాక్షి పోలీసులకు అప్పచెప్పారు. అతడిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

టిడిపి నేత మృతికి పరిటాల శ్రీరామ్ నివాళి

ప్రజాశక్తి -ధర్మవరం రూరల్

మండలంలోని చిన్నూరు బత్తలపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు భాస్కర్‌చౌదరి తండ్రి చెన్నయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ ఆ గ్రామం వెళ్లి చెన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన వెంట నాయకులు మహేష్‌చౌదరి, విజయ్‌భాస్కర్‌నాయుడు, తదితరులు ఉన్నారు.

వీరాస్వామికి అరుదైన గౌరవం

ప్రజాశక్తి-కదిరి టౌన్

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగంలో సీనియర్ లెక్చరర్‌గా పని చేస్తున్న డాక్టర్.వేముల వీరాస్వామికి అరుదైన గౌరవం దక్కింది. వివిధ రంగాల్లో విశేష సేవలందిస్తున్న దేశ , విదేశాల్లోని గుర్తించి వారిని 'లీడర్‌షిప్ ఎక్సలెన్స్ అవార్డు-2024'తో సత్కరించారు. అవార్డు విజేతలు, వారి వివరాలతో ఓ పుస్తకాన్ని ప్రత్యేకంగా ప్రచురించారు. ఈ పుస్తకంలో డాక్టర్ వీరాస్వామికి చోటు లభించడంతో అరుదైన గౌరవం దక్కింది.

17న సన్మానం

ప్రజాశక్తి-కొత్తచెరువు

స్థానిక దర్గా కాలనీలోని పెన్షనర్ల భవనంలో ఈ నెల 17వ తేదీ సీనియర్ పెన్షన్‌దారులు, అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్నట్లు పెన్షనర్ల సంఘం అధ్యక్షులు రామకృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి నాగార్జునశెట్టి శనివారం తెలిపారు. కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి, మండలాల సభ్యులు పాల్గొనాలన్నారు.

17న జాబ్‌మేళా

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 17వ తేదీ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ జెవి.సురేష్ బాబు, జిల్లా నైపుణ్య అధికారి బి.హరికృష్ణ తెలిపారు. పదో తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ, పీజీ పూర్తి చేసి 18-30 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు.

కునుకుంట్ల కుంటకు నీరు విడుదల

ప్రజాశక్తి- తాడిమర్రి

ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ చొరవతో శనివారం మండలంలోని కునుకుంట్ల గ్రామ సమీపంలో ఉన్న సాగునీటి కుంటకు నీరు విడుదల చేశారు. రైతుల వినతి మేరకు శ్రీరామ్ సొంత నిధులతో మోటార్లు, పైపులు సమకూర్చి పులివెందుల బ్రాంచ్ కెనాల్ నుంచి పంపింగ్ ద్వారా కునుకుంట్ల కుంటకు నీరు ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ రాము, సర్పంచుల సంఘం అధ్యక్షులు నాగభూషణ, హర్ష పాల్గొన్నారు.

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE : PUTTAPARTHY
O.S.No.68/2021
Between:
Gutta Lakshmi Devi ...Plaintiff
V/s
M.Nagaraju, S/o.M.Rajappa, Aged about 47 Yrs, Hindu, Cultivation, Kappalabanda Village and Puttaparthy Mandal, Sri Sathya Sai District. ...Defendant

ప్రతివాదికి దావా సమను

పై దావాలో వాది దావాలో కనబరిచిన బాకీ రాబట్టుటకు గాను నీ మీద దావా దాఖలు చేసియున్నది. సదరు దావా నీ యొక్క హాజరు నిమిత్తము తేది.**16-12-2024** నాటికి వాయిదా వేసియున్నారు. ఈ దినము పై కోర్టు ఎదుట ఉ॥ 10.30 గంటలకు వకీలు ద్వారా గాను లేదా సొంతంగా గాని హాజరై నీ యొక్క అభ్యంతరములు తెలుపుకొనగలరు. లేనిచో పై దావాను మీ పరోక్షమందు తీర్మానం కాగలదు.

Date of Hearing : 16-12-2024

Challa Chandra Sekhar
Advocate, Puttaparthy
Cell: 9441518908